# అమెరికా తెలుగు కథానిక 13

సంపాదకులు

వంగూరి చిట్టెన్ రాజు

శాయి రాచకొండ, ఎస్. నారాయణ స్వామి

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా
స్థాపితం 1994
అమెరికా తెలుగు సాహిత్య వేదిక

**America Telugu Kathanika-13**

A Collection of Stories

Editors

Vanguri Chitten Raju, Sai Rachakonda, S. Narayanaswamy

First Edition: September, 2017

ISBN: 1-892408-59-7 Publication # 68

© Authors

Copies: 500

Published by:
**Vanguri Foundation of America (Houston, TX)**
**Dr. Chitten Raju Vanguri** (President)
P O Box 1948, Stafford, TX 77497
Phone: 832 594 9054
E-mail: vangurifoundation@gmail.com

For copies *in North America:*
E-mail: vangurifoundation@gmail.com

For copies in India:
**J.V. Publications,**
Jyothi Valaboju,
jyothivalaboju@gmail.com, Phone: 80963 10140

**Navodaya Book House,**
Opp. Arya Samaj Mandir, Badi Chowdi, Hyderbad

And wherever good books are sold in
Andhra Pradesh & Telangana.

Price: Rs. 200 (India)

Tax Deductible Donation: US $ 35.00 (USA),

U.S Federal tax ID: 76-0444238

DTP & Type Setting:

**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | గుర్తింపు – నిర్మలాదిత్య | 11 |
| 2. | మరపురాని కథ – అనిల్ ఎస్. రాయల్ | 26 |
| 3. | మగబిడ్డ మాత్రమే – ఆర్. శర్మ దంతుర్తి | 37 |
| 4. | తిరుగులేని ప్రయాణం – వేమూరి వేంకటేశ్వరరావు | 50 |
| 5. | తానొకటి తలిస్తే... – శ్రీదేవి జోశ్యుల | 61 |
| 6. | పుత్తడి వెలుగులు – కోసూరి ఉమాభారతి | 71 |
| 7. | మనిషి – దేవుడు – డొక్కా ఫణి | 83 |
| 8. | ఎక్కవలసిన రైలు – బాలమురళీకృష్ణ గోపరాజు | 90 |
| 9. | ప్రేమచిత్రం – కొల్లూరు లావణ్య | 95 |
| 10. | ఆత్మబలం – రాధిక నోరి | 105 |
| 11. | పసుపు, కుంకుమ, భూమి – వేదుల చిన్నవెంకట చయనులు | 112 |
| 12. | డోరాదార్ – మధు పెమ్మరాజు | 137 |
| 13. | నాన్న – ఉమా పోచంపల్లి గోపరాజు | 148 |
| 14. | అపార్ట్‌మెంట్ నెంబర్ – కృష్ణచైతన్య అల్లం | 154 |
| 15. | ప్రయాణంలో పదనిసలు – ప్రసాద్ కొమ్మరాజు | 163 |
| 16. | రాళ్ళు మాట్లాడగలిగితే.. – మమత కొడిదెల | 174 |
| 17. | అంతరంగాల అంతరం – డా. నీరజ అమరవాది | 183 |
| 18. | డీటూర్స్ – తాడికొండ శివకుమారశర్మ | 189 |
| 19. | శరణం గచ్ఛామి – సత్యం మందపాటి | 201 |
| 20. | రిటైర్‌మెంట్ – శ్యామలాదేవి దశిక | 209 |

21. హైటెక్ అత్తగారు – ప్రజ్ఞ వడ్లమాని 215
22. ది కప్లెట్ – కల్పనా రెంటాల 225
23. యాదృచ్ఛికం – శ్రద్ధ కొమండూరి 243
24. కోటిగాని కతలు – శ్రీశైలంలో సన్యాసి – పాలపర్తి ఇంద్రాణి 261
25. ఆనందమానందమాయెనే... – శ్రీకళ అబ్బరాజు 273
26. మొగమాటస్థుని డైరీనుండి – డా. నారాయణ గరిమెళ్ళ 282
27. కల కాదు – హెచ్చార్కె 287
28. తూర్పైనా... పడమరైనా – సుజాత బెడదకోట 297
29. సైకిల్ – కె. వి. గిరిధరరావు 308
30. ఏం జీవితం! – చంద్ర కన్నెగంటి 318
31. ఆ ఇంట్లో ఒక రోజు – సాయి బ్రహ్మానందం గొర్తి 324
32. ఎంతెంత దూరం? – 'కొత్తావకాయ' సుస్మిత 333
33. గోంగూర పురాణం – ఉమ 352
34. ఆ నవ్వుకి అర్థం ఇదా..! – శ్రీకాంత్ విహారి 356
35. రీచ్ అవుట్ – విజయ కర్రా 364
36. పునీత – ఎస్. నారాయణస్వామి 370
37. అమెరికారు 'టోయుట, టోయించుకొనుట' కథ
– వంగూరి చిట్టెన్ రాజు 381

# గుర్తింపు

రిమోట్ నొక్కితేనే, గోడ ఎత్తున్న అందమైన తెరలు మెల్లగా విడిపోయి బయటనున్న ప్రకృతి అందాలను ఇంటి ముంగిలిలో హాజరు పరిచేశాయి. ఆ ఇల్లు మొత్తం గ్లాస్, స్టీల్‌తో కట్టడం వల్ల ఇంట్లో ఉన్నామా బయట ఉన్నామా అన్న సంశయాలను తీర్చుకొనే బాధ్యతలు తెరలు తీసుకోలేక తప్పలేదు. ఎదురుగా ఇసుక రంగులో పేవర్స్, లేత నీలంరంగులో స్విమ్మింగ్ పూల్ తరువాత ఓ రిబ్బన్‌లాగా తెల్లటి ఇసుక సముద్రతీరం, ఆ తీరం మీద అక్కడక్కడ అందంగా వాలిపోయి గాలిలో సేద తీరుతున్న కొబ్బరి చెట్లు, తెల్లటి నురగలతో అలలు, ఆ పైన నీల వర్ణంలో సముద్రం, పైన అక్కడక్కడ తెల్లగా మెరిసిపోతున్న పిల్ల మేఘాలు, వాటికి నేపథ్యంగా నీలంగా ఉన్న ఆకాశం... లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ అనుకున్నాడు గోపాల్.

శని ఆదివారాలు మార్కో ద్వీపంలో ఉన్న ఇంటికి రావడం గోపాల్‌కి ఇష్టం. ఆదివారం "మీట్ ది ప్రెస్" చూస్తూ బిల్స్ అవీ కట్టడం, బ్యాంకు స్టాక్ అకౌంట్స్ చూసుకోవడం గోపాల్‌కు అలవాటు అయిపోయింది. సర్ఫేస్ ప్రోను టాబ్లెట్‌గా మార్చి బ్యాంకు ఖాతాలు చూడసాగాడు. పెద్ద తేడాలేమీ కనపడలేదు. మియామీ సౌత్ బీచ్ మీదున్న అపార్ట్‌మెంట్‌కి ఇక్కడి మార్కో ద్వీపం ఇంటికి ఈ నెల లోన్ ఇన్‌స్టాల్‌మెంట్ జమ అయిపోయింది. వర్కింగ్ డేస్‌లో సూర్యోదయం, వీకెండ్స్‌లో సూర్యాస్తమయం చూడడం అందరికీ వీలుకాదేమో. మియామీ మార్కో ద్వీపం ఓ

వంద మైళ్ళుండడం తన అదృష్టమే. క్రెడిట్ కార్డు ఖాతాలపై దృష్టి మరల్చాడు. వీలైనంత వరకు అన్ని ఖర్చులూ ఒకే కార్డు మీద చేయడానికే ప్రయత్నిస్తాడు గోపాల్. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌ను పైపైన చూడసాగాడు. గ్రాసరీ, గాస్, రెస్టారెంట్లు మామూలు ఖర్చులే.

ఉన్నట్లుండి ఏదో తేడా కనిపించింది గోపాల్‌కు. అంతవరకు పైపైన చూస్తున్న గోపాల్ ఒక్కసారి ఉలిక్కిపడి మరోసారి చూసాడు. సందేహం లేదు. క్రెడిట్ కార్డు కంపెనీ తనకు తన క్రెడిట్ స్కోర్ కూడా ప్రతీ నెలా అప్‌డేట్ చేస్తుంది. ఈ నెల ఆ స్కోర్ దాదాపు వంద పాయింట్లు పడిపోయింది. ఎక్సెప్షనల్ క్రెడిట్ స్కోరింగ్ ఉన్నది ఒక రెండు తరగతులు తగ్గిపోయింది. క్రెడిట్ స్కోర్ ఈ దేశంలో ప్రతీ వ్యవహారానికి కావాలి. బ్యాంకులు అప్పు ఇవ్వడానికి సందేహపడితే వడ్డీ రేట్లు పెంచేస్తారు. ఉద్యోగం ఇవ్వడానికి కూడా ఈ రోజులలో క్రెడిట్ కంపెనీలను స్కోర్ అడిగి తెలుసుకొని ఇస్తున్నారు. అలాంటిది, తనకున్న క్రెడిట్ హిస్టరీ, బ్యాంకు ఖాతాలు తెలిసి కూడా స్కోర్ ఇలా ఎలా పడిపోతుంది? ఏదో పెద్ద పొరపాటు అయ్యే ఉంటుంది. గోపాల్‌కి ఇల్లు చుట్టూ ఉన్న ప్రకృతి, తనకున్న ఇతర ఆస్తులు, మీట్ ది ప్రెస్ ఏమీ కనపడలేదు, వినపడలేదు. వెంటనే ఫోన్ తీసి క్రెడిట్ కార్డు కంపెనీకి డయల్ చేసాడు.

గోపాల్ డైల్ చేస్తున్న ఫోన్ గుర్తించి వెంటనే కస్టమర్ కేర్ ఆవిడ ఎత్తుకుంది. ఎంతైనా గోపాల్ ప్రీమియర్ కస్టమర్ కదా!

“థాంక్స్ ఫర్ కాలింగ్, మై నేమ్ ఈజ్ లిండా. గోపాల్‌గారు మీ సోషల్ ఆఖరి నాలుగు సంఖ్యలు, జిప్ కోడ్ చెప్పండి” అంది.

గోపాల్ చెప్పిన సమాధానంతో కాల్ గోపాల్‌నుంచే వచ్చిందని ఋజువు చేసుకొని “థాంక్స్, చెప్పండి గోపాల్‌గారు, ఈ రోజు మీకోసం ఏమి చేయగలుగుతాను” అంది లిండా.

“నా క్రెడిట్ స్కోరులో తేడా ఉంది. దాదాపు 100 పాయింట్లు పడిపోయింది” అయోమయంగా ఉన్న గొంతుతో కొంచెం నిష్ఠూరంగా చెప్పాడు గోపాల్.

“లెట్ మీ చెక్” అని కొంతసేపు తరువాత “అవునండి మీ స్కోర్ పడిపోయింది. ఓ 10 పాయింట్లు అటు ఇటు మారడం మామూలే. 100 పాయింట్లు పడిపోయిందంటే ఏదో లోన్ మీరు పే చేయడం మరిచిపోయి

# తిరుగులేని ప్రయాణం

## 1

**అ**తను కళ్లు తెరిచాడు. చుట్టూ కలయజూసేడు.

అదొక చిన్న గదిలా ఉంది. అంతా అధునాతనంగా ఉంది. కాని, ఎక్కడా తలుపులు, కిటికీలు కనిపించలేదు.

అతను ఒక శయ్య మీద పరుండి ఉన్నాడు. నడుం చుట్టూ పటకా కట్టి ఉంది.

పటకా విప్పి, లేచి కూర్చున్నాడు. చుట్టూ చూసేడు. ఆ చిన్న గది రెండు మీటర్లు పొడుగుంటుందేమో!

‘‘ఆకలేస్తోందా రాస్కర్? భోజనం కావాలా? శాకాహారమా? మాంసాహారమా?” గోడకి ఎగువ ఉన్న చిల్లుల పళ్ళెం నుండి శబ్దం వినిపించింది.

అతను శయ్య దిగి చిరాకుగా గోడ మీద పిడికిలితో గట్టిగా గుద్దేడు. అక్కడ మీట ఉందో ఏమో, గభాలున ఒక సొరుగులాంటిది తెరుచుకుంది. అందులో చిన్న నీటికుళాయి, దానికింద గమేళా, ఎదురుగా గోడ మీద అద్దం ప్రత్యక్షమయాయి. కుళాయి విప్పి ముఖం కడుక్కున్నాడు.

“నీళ్ళని వృధా చెయ్యవద్దు. ఇక్కడ నీళ్లు అపురూపం” అదే వాక్కు హెచ్చరించింది.

"ఇప్పుడు వేళ ఎంతయి ఉంటుంది?" అంటూ అతను ఒక కేకేసేడు.

"అంతరాళంలో వేళకి అర్థం లేదు." సమాధానం వినిపించింది.

"బయలుదేరిన చోట ఇప్పుడు వేళ ఎంతయి ఉంటుంది?"

"తెల్లారి ఎనిమిది అవుతోంది."

❖ ❖ ❖

ఈ సందర్భంలో వేళ గురించి భాస్కర్ అడిగిన ప్రశ్నకి అర్థం లేదు. కాలాన్ని గంటలలోను, నిమిషాలలోను కొలిచి ప్రయోజనం లేదు. రోజులు, వారాలతో కూడా ప్రయోజనం ఉండదు. ఈ కథనం మొదట్లో మొదలుపెట్టి చెబితే కాని అసలు భాస్కర్ ఆవేదన అర్థం కాదు. ఈ కథ ఎలా మొదలయిందో, ఎలా పరిణమించిందో తెలుసుకుంటే వేళ ఎంతయిందో తెలుసుకుని ప్రయోజనం లేదని అర్థం అవుతుంది.

## 2

స్థానికంగా అది సాయం సమయం. ఆంబూరు కాడ కాలవ గట్టున కానా మీద కూర్చున్న అప్పన్న ఆకాశం వైపు చూస్తున్నాడు. తెల్లటి మేఘపు తునకలు ఇటూ అటూ పరిగెడుతూ ఒకసారి ఏనుగు ఆకారంలో, మరొక క్షణంలో హంసలాగా, ఇలా రకరకాలుగా ఆకారాలు మారుతూ ఉంటే ఆసక్తిగా కళ్లప్పగించి చూస్తున్నాడు. చూస్తూండగా హంస వెనక నుండి మరొక శాల్తీ గుండ్రంగా, పళ్లెంలా కనిపించింది. దానిమీద సూర్యరశ్మి పడేసరికి మిలమిలా మెరుస్తూ వెండి పళ్లెంలా అనిపించింది. అది మేఘం కాదని అప్పన్నకి ఎవ్వరూ చెప్పకనే తెలిసిపోయింది. విమానమేమో అనుకున్నాడు. వైజాగులో, గోపాలపట్నం కాడ విమానాలు లేవడం, దిగడం చూసేడు. అది విమానం కూడా కాదు. చూస్తూండగానే అది విష్ణుచక్రంలా గిర్రున తిరుగుతూ ముందుకి చర్రున దూసుకుపోయింది. అదేమిటో అప్పన్నకి అర్థం కాలేదు.

❖ ❖ ❖

స్థానికంగా ఉదయం 10 గంటలు. దక్షిణ అమెరికాలోని అర్జంటీనాలో శాన్ లూయీస్ అనే చిన్న ఊరి పొలిమేరల్లో వెండిపళ్లేల ఆకారంలో ఉన్న అయిదు నభోనావల్లో ఎవ్వరో ఆగంతకులు దిగి వచ్చేరన్న వార్త రేడియోలో

# ప్రేమచిత్రం

గీత మీద గీత, గీతమీద గీత, గీత పక్కన గీత, గీత పక్కన గీత, చుక్కలు, సగం చుక్కలు, అడ్డుగీతలు, నిలువుగీతలు, కోణాలు, వంకలు, వంపులు, సూదిమొనలు అన్నీ ఒకదాని పక్కన ఒకటి, ఒకదానిపైన మరొకటి, ఒకదాని వెనుక ఒకటి అన్నీ కలగలిపి ఏకంగా చూసేసరికి ఒక పురుషుడు, పక్కన స్త్రీ. కలం పక్కన పెట్టాడు శేఖర్.

❖ ❖ ❖

ఇది తన సృష్టి. ఒక మగాడు పక్కన ఓ ఆడది. ఇద్దరి కళ్లల్లో సంతృప్తి, మెరుపు. ఒకరికొకరున్నామనే నిండైన ఆనందం. తృప్తిగా అనిపించింది శేఖర్‌కి. గీసింది ఒక మామూలు కాగితంమీదైనా ఆ చిత్రం అందించింది మాత్రం ఎనలేని లోలోని ఆనందం. అవును అది లోలోని ఆనందమే. అందంగా కనిపించేది ముఖం కాదు, ముఖంలోని ఆనందం అన్నార్ట ఎవరో. అదే నిజం అందుకే లోలోని, నాలోని ఆనందం కాగితంపైన చిత్రంగా మారింది. అదేం చిత్రమో, ఎప్పుడు తల్చుకున్న చిరునవ్వే నా ముఖం మీద కదలాడుతుంది. తియ్యని రాగమై, అనురాగమై మనసుని ఓలలాడిస్తుంది. కాలక్రమంలో ఏదైనా మరుపుకి గురికావాల్సిందే. కానీ, ఆ మరుపునే మైమరపింపజేసి, తుత్తునియలు చేసి సజీవవారాహిగా ప్రవహిస్తూనే ఉంది ఇప్పటికీ, ఎప్పటికీ కూడానేమో! దాని ముందు, తరువాత కూడా లెక్కలేనన్ని సంఘటనలు కాలప్రవాహంలో మునిగిపోయి

జీర్ణములయిపోయాయి. ఇదొక్కటి మాత్రం, ఇన్నేళ్ల తర్వాత కూడా ఇంకా తాజాగా, స్వచ్ఛంగా పరిమళిస్తూ, ఎప్పటికప్పుడు చిగురిస్తూ పెద్ద వటవృక్షమై వేళ్లూనుకుపోయింది. అందుకే ఈ డెబ్భై ఏళ్ల వయసులో ఈ రైల్వేస్టేషనులో ఈ కూర్చోవడం ఏవిటి? ఈ చిత్రం ఏవిటి? నా చేతివేళ్లు చేసిన ఈ సృష్టి ఏవిటి? అది నా మనసులోని భావాన్ని అచ్చంగా ప్రతిబింబించడం ఏవిటి? చిత్రం చాలా చిత్రవిచిత్రంగా అనిపిస్తుంది. బాధను సగం, ఆనందాన్ని సగం కలబోసుకున్న ప్రేమమయమైన చిత్రంలా ఉంది.

"నాన్నా... ప్లీజ్ నాన్నా, కొట్టద్దు నాన్నా! ఇకమీద శ్రద్ధగా చదువుకుంటాను నాన్నా. మంచిమార్కులు తెచ్చుకుంటాను నాన్నా."

"ఒరేయ్, నీ వయసువాళ్లంతా తిరుగుతున్నా, క్లాసులు ఎగ్గొడ్తున్నా, కనీసం పాసు మార్కులు తెచ్చుకుంటున్నారు. నువ్వు మాత్రం ఎందుకురా ఇలా... నా ప్రాణం అలిసిపోతోందిరా. చేతులెత్తి దణ్ణం పెడతానురా. నువ్వేమీ మంచిమార్కులు తెచ్చుకోనక్కర్లేదు, కానీ కనీసం పాసు మార్కులు తెచ్చుకోరా. నీకు పుణ్యం ఉంటుంది."

చాలా కోపం వచ్చింది నాకు. నాన్నమీద కాదు, అమ్మమీద. మరి... నాన్న నన్ను కొడ్తూ ఉంటే ఏవీ పట్టనట్టు బియ్యం ఏరుకుంటూ కూర్చుంటుందా?

"అమ్మా! ఎందుకమ్మా నాన్న నన్ను కొడ్తూంటే అడ్డుకోలేదు?"

"అరె పోరా! నువ్వు, మీ నాన్న ఇద్దరూ నాటకాలాడ్తున్నారా? ఆయనేమో కొడుకు పాస్ అవ్వట్లేదని తెగ ఫీలవ్వడం, పైగా పనిష్మెంటంటూ నెమలి ఈకతో తెగ కొట్టినట్టు నటించెయ్యడం, ఈయనేమో మళ్లీ అడ్డుకోలేదంటూ నన్ను గదమాయించడం. పోరా... పో!"

పదో క్లాసులోకి అడుగుపెట్టిన మూణ్ణెల్లకి అయిన క్వార్టర్లీ పరీక్షా ఫలితాలు వచ్చిన రోజు జరిగిన తంతు అది. అమ్మా, నాన్నకి అసలు నామీద కోపం రాదా? చాలా ఆశ్చర్యంగా అనిపించింది. మరి ఆ గోపాల్‌గాడి నాన్నేంటి, వీడికి మూడో ర్యాంకు వచ్చిందని, మొదటి ర్యాంకు రాలేదని ఎప్పుడూ క్లాసు పీకుతూంటాడట! ఈ రోజు ఎలాగైనా ఈ విషయం తేల్చేయాల్సిందేనని నిశ్చయించుకొని "అమ్మా, ఎందుకమ్మా! నీకు, నాన్నకి నామీద ఎప్పుడూ కోపం రాదు? సరిగ్గా చదవనని కూడా నన్నెప్పుడూ దెబ్బలాడలేదు ఎందుకమ్మా?"

# డోరాదార్

**కా**లనీలో ఇళ్ళు వరుసగా ఇటుకలు పేర్చినట్టున్నాయి, రోడ్డుకి ఇరుపక్కలా పెరిగిన చెట్లు దారిని గొడుగులా కప్పి వెలుతురుని తగ్గించేసాయి. మల్లేష్ పాల దుకాణం, రామాలయం దాటుకుంటూ కమ్యూనిటీ హాలు మైదానం చేరుకోగానే చెట్లని తప్పించుకుని ఆకాశం ఒక్కసారిగా తెరుచుకుంది. మామూలుగా రోడ్లపై కనిపించే ఆటల సందడి జనవరి నెల రావడంతో ఆకాశంలోకి పాకిపోయింది.

ప్రతి ఏటా పతంగుల పండుగ కాలనీకి కొత్తదనం తెస్తుంది, మైదానం బెంచిపై కూర్చున్న పిల్లలు రవి, చందుల పాత్ర మాత్రం మారదు. వారు తలెత్తి తోకల సీతకోకచిలుకల్ని చూడడమో ఎవరైనా కాసేపు దారం పట్టుకోనిస్తే ఎగరేసి ఆనందించడమో తప్ప, వాటిని సొంతం చేసుకోలేరు. కొనమని రవి తండ్రిని అడిగితే "అవి అలగా ఆటలురా, మనం ఆడకూడదు" అనంటారు కానీ అవే డబ్బులతో పాలో, పాలకూరో వస్తుందని లెక్కలు వేసుకుంటారని రవికి తెలుసు. ఇక చందు తండ్రి తన చాలీచాలని వడ్రంగి సంపాదనతో ఇంటిని నెట్టుకొస్తున్నారు, బాధ్యత తెలిసిన చందు నోరు తెరిచి అడిగే అవకాశం లేదు. ఇలా మిత్రులిద్దరి నేపథ్యం వేరైనా, మాట్లాడే యాస వేరైనా... అంతరంగం ఒకటే, అవరోధాలు ఒకటే... దాంతో దోస్తీ కుదిరి జంటకవుల్లా తిరుగుతూ ఉంటారు.

ఇంకో రెండు రోజుల్లో కాలనీ వేడుకలు పతాకస్థాయికి చేరుకుంటాయి, గోవర్ధన్ కోసం కమిటీ ప్రత్యేకంగా షామియానా వేయించి లౌడ్ స్పీకర్‌లో

కామెంటరీ చెప్పిస్తుంది. అసలు పతంగుల పోటీలకి అతని మాటలు కలిపి వింటుంటే ఆ మజానే వేరు. ఆ మాటల్ని వింటానికే చుట్టుపక్కల కాలనీల జనం ఆ రోజు అక్కడికి చేరుకుంటారంటే అతిశయోక్తి కాదు.

గోవర్ధన్ పోయిన ఏడాది చిన్నుని పెద్ద హీరోని చేసేసాడు "చిన్ను కీన్చ్ గొట్టుడు షురు జేసిండు... ఉస్తాద్ పొద్దుగాల సంది ఆర్ పతంగుల్ సాఫ్ జేసిండు. తమ్మీ ఎన్కకెల్లి జర్గు. చిన్ను మస్తు ఫోర్సుగ ఒస్తుండు... అప్నీ ఓల్డ్ సిటీ మె ఐసా కీన్చ్ కబ్బీ నయీ దేఖా" ఆ రోజు నుండి చిన్ను ఎక్కడ కనబడ్డా "కీన్చ్ చిన్ను" అని తోక తగిలించి గౌరవంగా పిలిచేవారు. అదీ గోవర్ధన్ మాటకున్న మత్తు!

అందనంత ఎత్తుకి ఎగరాలని తొందరపడేవి కొన్ని, పోటీకి సయ్యని ఉరకలు తీసేవి కొన్ని, నా ప్రపంచం నాదని ఎగిరేవి కొన్ని... పతంగులు ఆకాశాన్ని నింపేసాయి. ఇద్దరుమిత్రులూ ఆశగా చూస్తుంటే రెపరెపలాడుతూ వచ్చిందో పెద్ద ఎరుపు, పసుపు రంగుల పతంగ్, చుట్టూ ఉన్న వాటిని తేలిక భావంతో చూస్తూ, గండభేరుండ పక్షిలా ఎగురుతోంది. అది ఎగరేస్తున్న వాడు రేషన్ షాపు యజమాని కొడుకు, గన్ను.. బొద్దుగా, డబ్బా బెల్‌బాటం ప్యాంటు వేసుకుని చేతిలో పెద్ద చరఖా, గులాబీరంగు మాంజాతో మహా పకడ్బందీగా వచ్చాడు. అతని చుట్టూ గుమిగూడిన పిల్లలు గొప్పగా చూస్తుంటే తెగ మిడిసిపడుతున్నాడు.

రవి అంత పెద్ద పతంగ్‌ని ఎప్పుడూ చూడకపోవడంతో అప్రయత్నంగా గన్నూ దగ్గరకి వెళ్ళాడు.

"నేను నీ పతంగ్ కాసేపు ఎగరెయ్యొచ్చా?" అని అడిగాడు.

"గిది అస్వంటిస్వంటి పతంగ్ కాదు.. డోరాదార్" అని కరుగ్గా అన్నాడు గన్ను. చుట్టూ నిలబడ్డ పిల్లలు "అవును.. నిజమే" అన్నట్టుగా నవ్వారు. వెంటనే చందు కలగజేసుకుని "ఎల్లుండి మైదాన్ల మేమ్గూడ పిలాయిస్తం" అని ఉక్రోషంగా అన్నాడు.

"మొకం అద్దంల సూస్కున్నవా, నీకంత ఔఖాత్ ఉందా?" అని దెప్పుతూ "గిది పత్తర్గట్టి చరఖా, గుల్జారౌస్ మాంజా ఎర్కనా?" గొప్పగా అన్నాడు గన్ను.

చందు పేదరికాన్ని గన్ను ఎగతాళి చెయ్యడం అది మొదటిసారి కాదు, చివరిసారి కూడా కాకపోవచ్చు. అతని మాటలకి పౌరుషంగా అనిపించినా గొడవ పడే ఇష్టం లేక వెనక్కి తగ్గాడు చందు.

# డీటూర్స్

"ఏనేరా బ్రెడ్‌కెళ్లి ఓ కప్పు కాఫీ తాగుదామా?" కారు వాషింగ్టన్ డల్లస్ ఎయిర్‌పోర్ట్‌నించీ బయటకు వెడుతున్నప్పుడు అడిగాడు మెహతా. సాయంత్రం అయిదు గంటల ప్రాంతం. అదే ఏడుగంటల తరువాత అయితే ఏదయినా బార్‌కెళ్లి బీర్ తాగుదామనేవాడేమో! సరేనన్నాను.

కారు హైవే ఎక్కిన తరువాత, "వేరార్యూ కమింగ్ ఫ్రం?" అడిగాడు.

"శాన్‌ఫ్రాన్సిస్కోనించీ" చెప్పాను.

"నైస్ ప్లేస్. డూ యూ గో దేర్ ఆఫెన్?"

"నెలకోసారి – దాదాపుగా!"

"అయితే, హమీర్‌ని తరచుగా కలుస్తూంటారన్నమాట!"

"ట్రై చేస్తుంటాను."

"ఈసారి కలిశారా?"

"ఏదీ, లాస్ట్ వీకెండేగా వచ్చెళ్లాడు? అందుకని వాడూ పెద్దగా పట్టించు కోలేదు, మొన్నెళ్లి ఇవాళ వస్తున్నాను గనుక వున్న ఒక్క రోజులో నాక్కూడా కుదర్లేదు."

కాసేపు మా మధ్య మౌనం పెంచిన దూరాన్ని తగ్గిద్దామని "ఈ రోడ్డుమీద ఎన్ని ట్రాఫిక్ లైట్లుండేవో! ఇప్పుడు అన్ని ఇంటర్ సెక్షన్ల దగ్గిరా ఫ్లై ఓవర్లు

రావడంవల్ల తొందరగా ఎయిర్‌పోర్టునించీ ఇల్లు చేరగల్గుతున్నాను” అన్నాను.

“ఎన్ని ఫ్లై ఓవర్లుంటే మాత్రం ఏం లాభం? మనమెళ్లేపక్క ఇప్పుడయితే ట్రాఫిక్ అంత లేదుగానీ పొద్దున్నపూటయితే నత్తనడకే – అదుగో, ఇప్పుడు ఆ వైపు వున్నట్లుగా!” అవతలపక్క ఆగివున్న ట్రాఫిక్‌ని చూపిస్తూ అన్నాడు.

“పదేళ్ల క్రితం ఈ రోడ్డుతో పరిచయం లేదు. ఇప్పుడు ఏ ట్రాఫిక్ లేన్లో ఎక్కడ ఎలాంటి గుంట వుంటుందో తెలుసు!” ఆ గొంతులో అది గర్వం కాదు. రేడియో వార్తలు చదివేవాళ్ల గొంతులో స్టేట్‌మెంట్ ఆఫ్ ఫాక్ట్ చెబుతున్నప్పుడుండే తటస్థత – అది బాంబు పేలుడువల్ల యాభైమంది పోయారన్నా లేక వరల్డ్ కప్ క్రికెట్లో ఇండియా గెలిచిందన్నా ఒకేలా వుంటుంది.

ఆ గొంతుని బాగా అనుకరించేవాడు నా హైస్కూల్ క్లాస్‌మేట్ విక్రం. “పిట్స్‌బర్గ్ వెంకటేశ్వరస్వామి గుడిముందు దోసెలు వేసుకుంటూనయినా తేలిగ్గా బతకవచ్చని ఈ మధ్యనే అమెరికా వెళ్లివచ్చిన సుబ్బారావుగారు తెలియజేశారు” అన్నాడు వాడు నేను పైచదువులకని అమెరికాకి వచ్చేముందర.

“నేను అమెరికా రావడమే గ్రీన్‌కార్డ్‌తో వచ్చాను. అయినా, చిన్న చిన్న వుద్యోగాలతోనే మొదలుపెట్టింది – గాస్ స్టేషన్లో క్లర్కుగా, బార్ల దగ్గర కార్లు పార్క్ చేసే వాలట్‌గా, వాటి మధ్యలో బాచెలర్స్ డిగ్రీ” గతాన్ని గుర్తుచేసుకుంటూ అన్నాడు మెహతా.

అది కనీసం నలభయ్యేళ్ల గతమయ్యుండాలి. నాకు మాత్రం లాస్ట్ వీకెండ్ గతం గుర్తొచ్చింది. అదే, మెహతావాళ్లింట్లో – మెహతా, అల్కా, ప్రియాంక, హమీర్, శ్రీవిద్య, నేను – చేతులు కలుపుదామని నిశ్చయించుకున్న ఇద్దరు మిగిలిన నలుగురినీ చేతులు కలుపుకొండని సున్నితంగా నిర్దేశించినప్పటిది.

❖ ❖ ❖

“తెలుగువాళ్లమ్మాయి కోడలుగా రావాలనుకున్నాను” అన్నది శ్రీవిద్య, మెహతా వాళ్లింట్లో డిన్నర్ చేసి ఇంటికొచ్చిన తరువాత నిద్రపోయే ముందర, గొంతులో నిరాశని గూడు కట్టించి.

“ఆ అమ్మాయి తెలుగులో మాట్లాడాలని కూడా ఆశపడ్డావేమిటి?” ఉడికించాలని అనకపోయినా తను అలాగే అనుకుంది. నా ఛాతీమీద ఆనించిన తలని చివ్వున పైకెత్తి, “అనుకుంటే తప్పేంటిట?” అనడిగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/America+Telugu+Kathanika+Volume+13**

* * *